ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శనివారం 30 మార్చి 2024 పేజీలు 8

# పిసిసి అధ్యక్షులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజామాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 29:** పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సమావేశం నిర్వహించి అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు,పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు,మాజీ మంత్రి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ , ఎమ్మెల్సీ,పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ,మాజీ ప్రభుత్వ విప్,రాష్ట్ర మినరల్ చైర్మన్ ఈ అనిల్ ,నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి ,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు రాష్ట్ర వితనబివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ గారు,కోరుట్ల నర్సింగ్ రావు ,పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు,ఆర్మూర్ ఇంచేర్జ్ వినయ్ రెడ్డి,బాల్కొండ ఇంఛార్జి సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

### రేపు నిజామాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం

రేపు మధ్యాహ్నం 3:00 గంటలకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (కంటేశ్వర్ లహరి హోటల్ పక్కన) నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశం కలదు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ముఖ్య నాయకులు అందరూ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు,పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు,మాజీ

మిగతా 2లో..

# ఎంపీపీ పై అవిశ్వాసం నెగ్గిన...వీగెన?

## నేడే అవిశ్వాస తీర్మానం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 29**
మాక్లూర్ ఎంపీపీ మాస్త ప్రభాకర్,వైస్ ఎంపీపీ సూక్కి సుజాత పై శనివారం అవిశ్వాస తీర్మానం నిజామాబాద్ ఆర్డిఓ సి హెచ్.వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ క్రాంతి తెలిపారు.ఎంపీపీ,వైస్ ఎంపీపీ లాపై అవిశ్వాసం నెగ్గిన,వేగిన అని మండల ప్రజలు ఎదురు చూస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కీ 9 మంది ఎంపీటీసీ సభ్యుల అవసరం ఉండగా ఎంతమంది ఎంపీటీసీలు హాజరవుతారా వేచి చూడాలి.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి,నూతన మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య

**-అయ్యప్ప శ్రీనివాస్.**

ఆర్మూర్ మున్సిపల్ నూతన భవనం,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరిక ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి.

త్వరలోనే నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ.

**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మార్చి29:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని



హైదరాబాద్ లో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డైనమిక్ కాంగ్రెస్ లీడర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి

మిగతా 2లో..

# జర్నలిస్టు వెంకట్ రాంకోటికి ఆర్థిక సహకారం





**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 29:**
జర్నలిస్ట్ వెంకట్ రాం కోటి కి ఆర్థిక సాయం అందించడంతో పాటు చికిత్స నిమిత్తం చేయూతనిస్తామని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణలు ముందుకు వచ్చారు. బాజిరెడ్డి గోవర్ధన్ రూ.లక్షల, ధన్‌పాల్ సూర్యనారాయణ రూ.50 వేలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వారికి టియూడబ్ల్యుజె – ఐజెయు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జర్నలిజం అనేది కత్తి

మిగతా 2లో..

# అస్తవ్యస్తంగా మారిన అలిసాగర్, ఖిల్లా వాటర్ ఫిల్టర్ బెడ్లు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మార్చి 29:**
ఇందూర్ జిల్లా నగరపాలక సంస్థ మంచినీటి కోసం నిర్మించిన అలిసాగర్, ఖిల్లా వాటర్ ఫిల్టర్ ప్రాజెక్టులను ఈ రోజు లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారులి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ధన్ పాల్ గారు మాట్లాడుతు రోబోయే ఎండాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని



మిగతా 2లో..

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి,నూతన మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య

(మొదటిపేజీ తరువాయి..)

పనులకు, నూతన మున్సిపల్ భవన నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి గారిని కలసిన వారిలో బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్లు, ప్రముఖ సీనియర్ నాయకులు పండిత్ పవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్ను, ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు ఇట్టేది ఇట్టడి నర్సారెడ్డి,శాల ప్రసాద్,రవి గౌడ్,ఆకుల రాము,ఎస్.ఆర్ రమేష్,హథిక్, ఫయాజ్, ఇంత్యజ్,కొంతం మంజుల మురళీధర్,వనం శేఖర్,శివ,డార్లింగ్ రమేష్,తాటి హన్మాండ్లు, రంగన్న,బాదం రాజ్ కుమార్,రింగుల భూషణ్, ఆర్మూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు అజ్జు భాయ్, ఫాయిమ్ భాయ్,మారుతి రెడ్డి,రాజు భాయ్, రవీందర్ రెడ్డి,జిమ్మీ రవి,భుపేందర్,హాబీబ్, మెహమూద్ అలీ, ఎస్.కే బబ్లు,శ్రీకాంత్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో ఆర్మూర్ పట్టణ పాలకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## అస్తవ్యస్తంగా మారిన అలిసాగర్, ఖిల్లా వాటర్ ఫిల్టర్ బెడ్లు

(మొదటిపేజీ తరువాయి..)

నాగరాలలో పలు డివిజన్లో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో మరియు ప్రజలు త్రాగే మంచినీటి ఫిల్టరింగ్ ఎలా జరుగుతుందని పరిశీలించడానికి రావడం జరిగిందన్నారు, అలిసాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్ధ్యం 0.30 టీఎమ్ సి ఉండగా ఇప్పుడు ఉన్న నీటి సామర్థ్యం రెండు నెలలకు సరిపోతుందని తెలియజేసారు,కానీ సగం యంత్రాలు పనిచేయడం లేదని అధికారులు నిర్లక్షంగా వ్యవహారిస్తున్నారని వారిపై మండిపడ్డారు,ఖిల్లా వాటర్ ఫిల్టర్ కూడా చాలా దారుణమైన దుస్థితి ఉందని, సరైన మెయింటెనెన్స్ లేక ఫిల్టర్ అయినా నీటిలో నాచు, వేస్ట్ పదార్థాలు చెత్త పెరుకపోయి ఉన్నాయని, ప్రజల జీవితాలతో ఇరిగేషన్ అధికారులు ఆడుకుంటున్నారని, అధికారుల నిర్లక్షనికి ఇది నిదర్శం అని మండిపడ్డారు, వెంటనే మున్సిపల్ కమిషనర్ కీ ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో దీని పై నివేదిక ఇవ్వాలని,యంత్రాలు అన్ని పనిచేసేవిధంగా చర్యలు తీసుకొని, స్వచ్ఛమైన త్రాగు నీటిని నగర ప్రజలకు అందించాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్స్, మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన వేంపల్లి సొసైటీ చైర్మన్...!!!!



ముప్కాల్:– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శుక్రవారం రోజు ఉదయం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసిన వేంపల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ జక్క రాజేశ్వర్.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుకరణగా నాగలిని అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేంపల్లి సొసైటీ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి అందుకు సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజామాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, ఎమ్మెల్సీ,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ గారు,పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి గారు,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు,మాజీ ప్రభుత్వ విప్,రాష్ట్ర మినరల్ చైర్మన్ ఈ అనిల్ గారు,నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి గారు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు రాష్ట్ర వితనబివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ గారు,కోరుట్ల నర్సింగ్ రావు గారు,పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు,ఆర్మూర్ ఇంచేర్జ్ వినయ్ రెడ్డి,బాల్కొండ ఇంఛార్జి సునీల్ రెడ్డి పాల్గొంటున్నారు.

# జర్నలిస్టు వెంకట్ రాంకోటికి ఆర్థిక సహకారం

(మొదటిపేజీ తరువాయి..)



మీద సాములా మారింది. కనీస ఉపాధి లేకపోయిన సామాజిక బాధ్యతగా వృత్తి మీద మమకారం చవక పని చేస్తు బతుకును భారంగా కొనసాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో ఏద్కైన ప్రమాదం జరిగితే బతుకులు రోడ్డు పడే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వాలు సైతం జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్య వైఖరితో ఉండటం, యాజమాన్యాలు సైతం పట్టింపులేని విధానంతో పని చేయడం జర్నలిస్టులకు శాపంగా మారింది. ఇలాంటి శాపమే ఓ సీనియర్ జర్నలిస్టు వెంకట్ రాంకోటి ఉదహారణ. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలానికి చెందిన వెంకట్ 25 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో ఉన్నారు. భార్య, తనయుడుతో కలిసి జీవితం కొనసాగిస్తున్నారు. విధివక్రించి భార్య శ్రీదేవి అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాల్కెయ్యారు. చివరకు ఉన్న అస్థులు అమ్మి చికిత్స చేయించిన ఫలితం లేకుండా పోయింది. శ్రీదేవి తనువు చాలించారు. ఇది జరిగిన సంవత్సరమున్నర తరువాత వెంకట్ సైతం షుగర్ వ్యాధి భారీన పడి ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. షుగర్ స్థాయి దాటి ప్రమాదకరంగా మారింది. దీనితో కుడి కాలును మూడు దఫాలుగా మొత్తం తొలగించారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించడానికి రూ.8 లక్షల మేరకు అప్పులు చేయాల్సి వచ్చింది. భార్య చనిపోవడంతో తనయుడు రాంకోటి తరణ్ (25) తండ్రి చికిత్సతో పాటు కుటుంబ భారాన్ని భుజాలకు ఎత్తుకున్నారు. ఒకవైపు హైదరాబాద్‌లోని శ్రీ వెంకటేశ్వర అలయంలో పూజారిగా పని చేస్తు మరోవైపు ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు. అరకొర రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వస్తుంది. దీనితోనే అద్దె ఇంట్లో ఉంటు తండ్రి కొడుకు కాలం వెళ్లదీస్తున్నారు. వెంకట్ విషయం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న టియూడబ్ల్యుజె – ఐజెయు జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. అరవింద్ బాలాజీలు వెంకట్‌ను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు స్పందించిన జిల్లా కమిటీ వెంకట్‌ను ఆర్థికంగా అదుకునేందుకు ప్రజాప్రతినిధులను సంప్రదించడం జరిగింది.

జర్నలిస్టు వెంకట్ పరిస్థితిని తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, బిఅర్ఎస్ నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ స్పందించి లక్ష రూపాయాలు ఆర్థిక సహాయంతో పాటు ప్రతినెల ఇంటి ఖర్చుల నిమిత్తం ఇచ్చేందుకు అంగీకరించారు. ఫోన్‌లో వెంకట్‌తో మాట్లాడి విషయం తెలుసుకోవడమే కాకుండా ఏలాంటి సహాయ సహకారం అయిన అందిస్తానని తెలిపారు. ఎప్పుడు ఏ అవసరం ఉన్న తనకు టచ్‌లో ఉండాలని అన్నారు. అలాగే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సైతం స్పందించి రూ.50 వేల ఆర్థిక సహాయంతో పాటు ప్రతి నెల ఉచితంగా మందులు అందిస్తానని లేదా అందుకు అయ్యే ఖర్చులు భరిస్తానని మాట ఇచ్చారు. అనంతరం వెంకట్‌తో ఫోన్ మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ వ్యవహారం, ఆర్థిక స్థితిగతులతో పాటు వైద్యం అందజేస్తున్న ఆసుపత్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ తరహా మందులు అయిన కొనుగోలు చేసి ఇవ్వడమా లేక ఆర్థిక సహకరిస్తానని వెంకట్‌కు ధ్కైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణలకు టియూడబ్ల్యుజె %--% ఐజెయు జిల్లా కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపడం జరిగింది. నిజామాబాద్ ఎంపి, ప్రస్తుత బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు, బిజెపి జిల్లా అధ్యక్షుడు కూలచారి దినేష్‌లు వెంకట్‌కు ఆర్థిక సహకారం అందించాలని యూనియన్ జిల్లా కమిటీ తరుపున విన్నవించడం జరిగింది. ఒకటి, రెండు రోజుల్లో ఏదోక రూపంలో సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.అరవింద్ బాలాజీ, జిల్లా కోశాధికారి సిరిగాధ ప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యులు గంగాదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొబ్బిలి నర్సయ్య, జి.ప్రమోద్‌గౌడ్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు గోవిందరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగోజీ దేవిదాస్, మల్లేపూల నర్సయ్య, ఎలక్ట్రానిక్ మిడియా సభ్యులు రాజేశ్, గంగారెడ్డి, నవీన్, రాజేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో అతిశబ్దంతో వెళ్లే 18 బుల్లెట్ వాహనాల ను సీజ్ చేసిన పోలీసులు

**కామారెడ్డి, మార్చ్ 29:**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అతిగా శబ్దము చేయు మోటారు సైకిళ్లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా (18) బుల్లెట్ వాహనాలను సీజ్ చేయడం జరిగింది.. ఇట్టి వాహనాలు అతిగా శబ్దం చేయడమే కాకుండా, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వారి వాహన సైలెన్సర్ చేయు శబ్దము ఉండటం వల్ల, వాటిని సీజ్ చేసి, ఆ సైలెన్సర్ల స్థానంలో ఒరిజినల్ సైలెన్సర్ ను బిగించే విధంగా కౌన్సిలింగ్ చేయడం జరిగింది..పట్టణ ప్రజలందరికీ ముఖ్య గమనిక ఏమనగా, మీ ,మీ వాహనాలకు మోటారు వాహనాల చట్టంలో రూపొందించిన నిబంధనలకు అనుగుణంగానే సైలెన్సర్లను ఉంచుకోవాలని, లేనియెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకోవడం జరుగుతుంది అని తెలియపరుస్తున్నాము.. అంతేగాక మీమీ కాలనీలలో ఎవరైనా వ్యక్తులు అధిక శబ్దంతో కూడిన వాహనాలను నడిపిస్తూ, ప్రజా జీవనానికి అసౌకర్యం కలిగించిన ఎడల అట్టి బండ్ల యొక్క నంబర్లను మరియు ప్రాంతాన్ని మాకు తెలియపరిస్తే, ఆ ఏరియాలో స్పెషల్ డ్రైవ్ చేయడంతో పాటు, అలా చేస్తున్న వారిపై వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకోవడం జరుగుతుందని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



# మరణించిన ఆశ వర్కర్ కుటుంబానికి నష్ట పరిహారం అందించాలి



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 29: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జమ్మిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎడపల్లి మండల కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ లో ఆశ వర్కర్స్ పని నిమిత్తం వర్క్ చేస్తూ బయటకు వెళ్తుండగా బైక్ తో ఒక వ్యక్తి యాక్సిడెంట్ చేసి వెంటనే అలికె అబ్బవ్వ అనే ఆశ వర్కర్ మరణించడం జరిగింది వారికి సంబంధించి ఉప వైద్య జిల్లా అధికారి విద్య మేడం గారికి జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వద్ద వినతిపత్రం ఇవ్వటం జరిగింది.. ఈ సందర్భంగా మరణించిన ఆశ వారి కొరకు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి ఆశ వర్కర్లందరికి పర్మినెంట్ చేయాలి ఆశా వర్కర్లకు కనీసం నెలకు 18,000 ఇవ్వాలి మరణించిన కార్మికురాలు కుటుంబానికి ఒక ఆశ వర్కర్ ఉద్యోగం ఇవ్వాలి వారికి మట్టి ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు ఇవ్వాలి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు జరగకుండా ప్రభుత్వము పరిష్కారం చేయాలి అలాగే మోపాల్ మండలానికి సంబంధించిన మరొక్క ఆశ వర్కర్ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల నిమిత్తం డ్యూటీ చేస్తూ అనారోగ్యం గురై నిన్నటి రోజు అనగా మార్చి 28వ తారీకు శుక్రవారం నాడు మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియుగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాయటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ రా జిల్లా నాయకురాలు గైని రాజమణి.. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఇచ్చి వారి ఉద్దేశించి మాట్లాడటం జరిగింది తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్. ఆశా వర్కర్లకు ఎల్లవేళలా దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మద్దతిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జంగం గంగాధర్ సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు. ఆశ వర్కర్ల వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అనసూయ రాజేశ్వరి పద్మ సుజాత దివ్య సుధమ్మ రేఖ తదితరులు పాల్గొన్నారు ఇట్లు ఏశాల గంగాధర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు.9010585377

# గ్రామదేవతలకు మంగళ స్నానాలు



సిరికొండ ,మార్చ్ 29 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు మంగళ స్నానాలు చేయించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బాదాల రాజారెడ్డి మాట్లాడుతూ.... కొద్దిరోజుల క్రితం గ్రామంలో కొందరి వలన గ్రామదేవతల మూర్తులకు ఆటంకాలు కలిగించారని, దీనితో ఆగ్రహించిన గ్రామ దేవతలు గ్రామంలో ప్రతి ఏడు రోజులకు ఒకరుగా సుమారుగా 10 నుండి 12 మంది వ్యక్తులు ఆకస్మిక మరణం చెందారని, దీనితో గ్రామంలో భయభ్రాంతులకు గురైన ప్రజలు తక్షణమే గ్రామదేవతలకు మంగళ స్నానాలు చేయించి శాంతింప చేయాలని ఆలోచనతో ఈ మంగళ స్నానం కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వీరిలో సయ్యద్ సలీం స్వామి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మంగళ స్నానాలు చేయించారు.

# నిజామాబాద్ అర్బన్ లో బిఆర్ఎస్ పార్టీకి షాక్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్,29: పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పావుల కదుపుతున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ నిజామాబాద్ చేపట్టింది ఇందులో భాగంగా నిజామాబాద్ మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం తోపాటు దాదాపు మాజీ 20 మంది కార్పొరేటర్ లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నిజామాబాదు మాజీ కార్పొరేటర్లు తేజశ్విని శ్రీనివాస్ రెడ్డి, అంతరెడ్డి లత దేవేందర్ రెడ్డి, గంగామణి నరేందర్ గౌడ్, గోపు సుగుణ లక్ష్మణ్, పప్పుల విజయ భజన్న, టీ చంద్రకళ, శ్రీహరి నాయక్, పంచారెడ్డి సూరి, పోతుల పురుషోత్తం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ముత్యాల ప్రకాష్ జెండా బాలాజీ గుడి మాజీ చైర్మన్, చిన్నమనేని గంగారెడ్డి, ఇద్దండి మధుసూదన్ రెడ్డి, మావూరి పెద్దులు, బాబురావు, చింతకాయల రంజిత్, అపర్ణ, కృష్ణ, మాకు రవి, రమేష్, వీర్ కుమార్. ఉన్నారు.





# గాయకులు రెంజర్ల రాజేష్, నాయకులు దొన్కంటి లింగం ల మధ్య సయోధ్య



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 29: తెలంగాణలోని ప్రఖ్యాత గాయకులు రెంజర్ల రాజేష్ మరియు ప్రఖ్యాత ఉద్యమ నేత దిన్కంటి లింగం ల మధ్య పలు సంవత్సరాలుగా కొనసాగిన వైరం ఇటీవల సమసిపోయింది. తెలంగాణ బహుజనులకు వీరి వివాదం కొద్దోగొప్పో తెల్సిందే. అయితే గత వారం జిల్లా నిజామాబాద్, ఆర్మూర్ కేంద్రంలో ఇరుపక్షల వారిని కూర్చోబెట్టి వారి మధ్య ఉన్న వివాదాన్ని సవిస్తరంగా విని, వాటికి పరిష్కార రూపంలో క్రింది అంశాలపై సమిష్టి నిర్ణయాలు జర్గాయి. మొదటిది వీరిరువురు ఒకరినొకరు దుషించుకోవడం, దాడులు, అవమాన పర్చుకోడం మానుకోవాలి. రెండవది లింగంకు జరిగిన వైద్యం కర్చులు రాజేష్ భరించాలి, రాజేష్ చేసిన తప్పుకు విశ్వశాంతి ప్రియుడు గౌతమ బుద్ధుడి సాక్షిగా లింగంకు క్షమాపణ చెప్పారు. చివరిలో ఇరువురిపై ఉన్న కోర్టు కేసులను బేషరతుగా వెనక్కు తీసుకోవాలన్న అంశాలను లింగం రాజేష్ లు పై అంశాల్ని సాక్షుల సాక్షిగా లిఖిత పూర్వకంగా ఒప్పుకున్నారు. ఇట్టి సమస్య పరిష్కారానికి ముంబై నుంచి ప్రత్యేకంగా మూల్ నివాసి మాలజీ, స్థానికంగా ఎం.జే హాస్పిటల్ సుప్రీం డాక్టర్ మధు శేఖర్, అడ్వకేట్ జీ.జీ రామ్, దళిత నేత గైని గంగారాం, టీచర్ సంగెపు అశోక్ తదితర్లు కృషి చేశారు. ఇవి చాలా శుభ పరిణామలని, వీరి ఇద్దరి ఐక్యత బహుజన ఉద్యమానికి ఎంతో మేలు కల్గుగాబోతుందని, ముంబై మరియు రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేధావులు, బహుజన నాయకులు, శ్రేయోభిలాషులు తమ అభిప్రాయాల్ని వెలిబుచ్చారు.

# క్రికెట్ ప్రేమికుల కోసం ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు




నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 29: ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ నిర్వాహకులు క్రికెట్ ప్రేమికుల కోసం ఏర్పాటు చేసినట్లు వెంకట్రాంరెడ్డి,సత్యపాల్ తెలిపారు.శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.నగరంలోని ఉమెన్స్ కళాశాల మైదానంలో ఈనెల 30,31 తేదీల్లో భారీ స్క్రీన్ ద్వారా క్రికెట్ మ్యాచ్ ను వీక్షించవచ్చన్నారు.క్రికెట్ ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ఏడు వందలు ఉన్న కాన్వకేషన్ ఫీజును ఐదు రెట్లు (3500) ల కు పెంచిన కాన్వకేషన్ ఫీజును వెంటనే తగ్గించాలి- ఎస్ఎఫ్ఐ డిమాండ్




నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 29: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ ఈనెల 26 తేదీన తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ పీజీ పాసైన విద్యార్థులు తీసుకునే కాన్సోల్డేటెడ్ మెమో, ఓడి, కాన్వకేషన్ మెమో లకు సంబంధించిన ఫీజులను 700 వందల నుండి 3500 లు అనగా ఒకేసారి ఐదు రెట్లు ఫీజులు పెంచడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కాన్వకేషన్ ఫీజుకు సంబంధించి ఇతర యూనివర్సిటీలైన ఓయూ, కాకతీయ, శాతవాహన కన్నా అధికంగా తెలంగాణ యూనివర్సిటీ యంత్రాంగం కాన్వకేషన్ సంబంధించిన ఫీజులను పెంచడం దారుణం అని అన్నారు. కాన్వకేషన్ ఫీజుల పేరిట విద్యార్థుల పైన భారాన్ని మోపడం సరికాదని వెంటనే ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం గారు స్పందించి కాన్వకేషన్ ఫీజును తగ్గించాలని లేకపోతే ఎస్ ఎఫ్ ఐ గా భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి పవన్, విశాల్, రఘు తదితర నాయకులు పాల్గొన్నారు .

## రెంజర్ల సొసైటీలో మహాజన సభ...



ముప్కాల్:– రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శు క్రవారం రోజు ఉదయం సొసైటీ అధ్యక్షులు కోమటిశెట్టి గంగాధర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఇట్టి మహాజన సభకు సహకార సంఘ డైరెక్టర్లు, క్లస్టర్ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి మహాజన సభలో స్థానిక సొసైటీ సెక్రటరీ కె.గంగాధర్ సంఘ ఆర్థిక లావాదేవీలు, జమ ఖర్చులను చదివి వినిపించారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు ముస్కు సంతోష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రమేష్ , కోమటిశెట్టి చింటు, క్యాతం గంగారెడ్డి, బుయ్య రాజన్న, దాసరి నర్సయ్య, బద్ది ప్రసాద్, సెక్రటరీ కె.గంగాధర్, సొసైటీ సిబ్బంది, సొసైటీ క్లస్టర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించాలి

### విఠల్ ముదిరాజ్ పిలుపు

కామారెడ్డి , మార్చి 29, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో గత 10 ఏళ్లుగా తె లుగు ఉగాది నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించే "సామూహిక జండా ఆవిష్కరణ పచ్చడి" ఉత్సవ కార్యక్రమం అలైబలై కార్యక్రమాన్ని ముదిరాజ్ బంధు వర్గమంతా రాజకీయాలకు అతీతంగా ముదిరాజ్ సంస్కృతి సాంప్రదాయాన్ని ఉట్టిపడేలాగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు కామారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామంలో తెనుగు ఉగాది ఉత్సవాలు, బహిరంగంగా ప్రజల మధ్య నిర్వహించాలని కోరారుఆయా గ్రామాలలో ప్రజలు సాంస్కృతిగా,సాంప్రదాయక పద్ధతిలో జాతర ఉత్సావాలు,నిర్వహిస్తారు అందులో భాగంగానే ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పెద్దమ్మ తల్లి జెండా ఆవిష్కరణ ఉత్సవాలు ముదిరాజ్ జాతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ తెనుగు ఉగాది నామ సంవత్సర,"సామూహిక పచ్చడి, "అలై – బలై " కార్యక్రమాన్ని ముదిరాజ్లందరూ సామూహికంగా నిర్వహించడం మన సాంప్రదాయంఅని తెలిపారు.